www.prajavinikidi.com RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545

సంపుటి - 2 సంచిక -139 మంగళవారం 30 జూలై 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# విద్యుత్ కొనుగోళ్లలో వేల కోట్ల అవినీతి

## ఎవరినీ వదిలేది లేదన్న రేవంత్

### అసెంబ్లీలో మరోసారి వాడీవేడి చర్చ

- జ్యుడీషియల్ ఎంక్వైరీ వేశామన్న సీఎం రేవంత్
- కమిషన్ రద్దు కాలేదు, చైర్మన్‌ని మార్చాలని సుప్రీంకోర్టు సూచించింది
- కేసీఆర్ హయాంలో ఒక్క యూనిట్ కూడా సోలార్ పవర్ ఉత్పత్తి కాలేదు
- విద్యుత్ కొనుగోళ్లలో వేల కోట్ల అవినీతి జరిగింది
- సాయంత్రంలోగా కొత్త చైర్మన్ వస్తారన్న సీఎం



2లో.



# విద్యుత్ మంటలు

- విద్యుత్ రంగ చర్చలో జగదీష్, మంత్రి కోమటిరెడ్డి మధ్య ఫైట్
- ఒకరిపై ఒకరు విమర్శల వర్షం
- సభలో వ్యక్తిగత విషయాలు
- కాంగ్రెస్ చలువతోనే తెలంగాణకు 24 గంటల విద్యుత్
- కెసిఆర్ సారధ్యంలోనే ఆ ఘనత
- విద్యుత్ కొనగోళ్లలో కేసిఆర్ చేతివాటం
- విద్యుత్ మంత్రికి హస్తం
- నిరూపిస్తే రాజకీయాలకు దూరం అన్న జగదీష్

2లో.

# నేడు రైతు రుణమాఫీ రెండో విడత నిధుల విడుదల

### రూ.లక్షన్నర లోపు రుణం ఉన్న రైతుల ఖాతాలోకి నిధులు
### అసెంబ్లీ ఆవరణలో ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి
### సభలో రుణమాఫీపై చర్చ పెట్టే ఆలోచనలో సర్కార్




రెండో విడత రైతు రుణమాఫీపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆగస్టు 15 నాటికి రూ.2 లక్షల వరకు రైతుల రుణమాఫీ చేస్తామన్న హామీని నెరవేర్చేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగా ఇప్పుడు రెండో విడత రైతు రుణమాఫీకు సిద్ధమైంది. ఈ నెలాఖరులో రెండో విడత, వచ్చే నెల మొదటి వారంలో మూడో విడత నిధులు విడుదల చేస్తామన్న ప్రకారమే నేడు నిధులు విడుదల చేయనున్నట్లు ముఖ్యమంత్ర రేవంత్ రెడ్డి నేడు అసెంబ్లీలో ప్రకటించారు.రైతుల ఖాతాల్లోకి నిధులు జమ చేసే విషయమై ఆర్థిక శాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.. లక్షన్నర లోపు రుణం ఉన్న రైతుల ఖాతాలోకి రేపు నిధులు జమ కానున్నాయి.. ఇక రెండో విడుత రుణ మాఫీ నిధులను అసెంబ్లీ ఆవరణలో సీఎం రేవంత్ విడుదల చేయనున్నారు..

# నిండుగా శ్రీశైలం జలాశయం

## గేట్లు ఎత్తివేత



ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటితో శ్రీశైలం జలాశయం నిండు కుండలా మారింది.. ఇప్పుడు శ్రీశైలం ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో రూపంలో 4.37 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.. మరోవైపు.. కుడి, ఎడమగట్టు జల విద్యుత్ కేంద్రాల్లో.. విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది.. విద్యుత్ ఉత్పత్తి కోసం ఇప్పటికే 62,725 క్యూసెక్కుల నీటిని వాడుతూ దిగువకు విడుదల చేస్తున్నారు.. శ్రీశైలం డ్యామ్ పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 877.80 అడుగులుగా ఉంది.. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.8070 టీఎంసీలు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 171.8625 టీఎంసీలకు పైగా ఉంది.. సాయంత్రానికి ప్రాజెక్టు నీటిమట్టం 880 అడుగులకు చేరువగా వెళ్లే అవకాశం ఉన్నట్టుగా అంచనా వేస్తున్నారు.ఈ నేపథ్యంలో ఈ రోజే శ్రీశైలం డ్యామ్ గేట్లు ఎత్తేందుకు సిద్ధం అయ్యారు అధికారులు.. నేటి సాయంత్రం శ్రీశైలం జలాశయం గేట్లు ఎత్తి.. దిగువకు నీరు విడుదల చేయనున్నట్టు ఇరిగేషన్ శాఖ అధికారులు వెల్లడించారు.. ఇప్పటికే జలాశయానికి గంటగంటకు పెరుగుతోంది వరదప్రవాహం.. ఓవైపు కృష్ణా నది, మరోవైపు తుంగభద్ర రివర్ నుంచి పెద్ద ఎత్తున నీరు వచ్చి శ్రీశైలంలో చేరుతోంది.. దీంతో సాయంత్రం 4 గంటలకు శ్రీశైలం జలాశయం రేడియల్ క్రెస్టు గేట్లు ఎత్తి నాగార్జున సాగర్‌కు నీటిని వదలనున్నారు అధికారులు మొదట నాలుగు గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయనున్నారు..




2లో.

# కళ్లు తెరిచిన అధికారులు..

### 13 కోచింగ్ సెంటర్ల సీజ్
### రాజిందర్‌నగర్‌లోని అన్ని సెంటర్లు సీజ్
### కమర్షియల్ కార్యకలాపాల కోసం సెల్లార్ వినియోగం
### అవసరం అనుకుంటే ఢిల్లీ వ్యాప్తంగా తనిఖీలు నిర్వహిస్తామన్న మేయర్

# పేదలకు 3 సెంట్ల ఇళ్ల స్థలం

### గృహ నిర్మాణ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష
### గ్రామాల్లో పేదలకు 3 సెంట్ల స్థలం ఇవ్వాలని నిర్ణయం
### పట్టణాల్లో పేదలకు 2 సెంట్ల స్థలం



అమరావతిప్రజావినికిడి, జూలై 29:
ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు గృహ నిర్మాణ శాఖపై సమీక్ష చేపట్టారు. ఈ సమావేశానికి రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, సంబంధిత శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. గ్రామాల్లో పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ విషయంలో ఎన్నికల హామీ నెరవేరుస్తూ... చంద్రబాబు ఈ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. కొత్త లబ్ధిదారులకు గ్రామాల్లో 3 సెంట్ల స్థలం ఇవ్వాలని నిర్ణయించారు. అటు, పట్టణాల్లో కొత్త లబ్ధిదారులకు 2 సెంట్ల స్థలం ఇవ్వాలని నిర్ణయించారు. దీనిపై మంత్రి పార్థసారథి స్పందిస్తూ, రాబోయే వంద రోజుల్లో 1.25 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పారు. ఏడాది కాలంలో 8.25 లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టనున్నామని వెల్లడించారు.

గత ప్రభుత్వం ఎన్టీఆర్ ఇళ్ల లబ్ధిదారులను పక్కనబెట్టిందని ఆరోపించారు. ఇళ్లు పూర్తయినా చెల్లింపులు చేయని వారికి చెల్లింపులు జరపాల్సి ఉందని వివరించారు. మధ్య తరగతి ప్రజలకు ఎంఐజీ లేఅవుట్లు ఏర్పాటు చేస్తామని మంత్రి చెప్పారు. విలేకరులకు తక్కువ ధరలకు ఇళ్లు నిర్మించి ఇస్తామని చెప్పారు. కాగా, ఈ సమావేశంలో పోలవరం ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్ కింద ఇళ్ల నిర్మాణం అంశాన్ని గృహ నిర్మాణ శాఖకు అప్పగించడంపైనా చర్చ జరిగినట్టు మంత్రి పార్థసారథి వెల్లడించారు. ఇప్పటికే ప్రారంభించిన ఇళ్లను పూర్తి చేస్తామని చెప్పారు. గత ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇచ్చిన చోట సౌకర్యాలు కల్పిస్తామని స్పష్టం చేశారు.

గత ప్రభుత్వ నిర్వాకంతో ఒక్క గృహ నిర్మాణ శాఖలోనే రూ.10 వేల కోట్లు నష్టపోయినట్టు తెలిపారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# విద్యుత్ కొనుగోళ్లలో వేల కోట్ల అవినీతి

హైదరాబాద్, ప్రజావినికిడి,జులై 29:
విద్యుత్ కొనుగోళ్లపై జ్యూడిషియల్ కమిషన్ విచారణ జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చెప్పారు. సాయంత్రంలోగా కొత్త చైర్మన్ వస్తారని తెలిపారు. విద్యుత్ విచారణ కమిషన్ ను రద్దు చేయాలని కేసీఆర్ కోర్టుకెళ్లారని, సుప్రీం కోర్టు విద్యుత్ కమిషన్ ను రద్దు చేయలేదని, విచారణ కమిషన్ చైర్మన్ ను మార్చి విచారణ చేయాలని సూచించిందన్నారు. కమిషన్ వివరాలు అడిగితే కేసీఆర్ ఇవ్వలేదని మండిపడ్డారు. విభజన జరిగేటప్పుడు తెలంగాణకు 54 శాతం విద్యుత్ కేటాయింపులు చేశారని చెప్పారు. విద్యుత్ కేటాయింపుల కోసం జైపాల్ రెడ్డి కృషి చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రారంభించిన విద్యుత్ ప్లాంట్లను కేసీఆర్ పూర్తి చేశారన్నారు. కేసీఆర్ హయాంలో ఒక్క యూనిట్ కూడా సోలార్ పవర్ ఉత్పత్తి చేయలదేని చెప్పారు. విద్యుత్ విచారణపై బీఆర్ఎస్ నేతలకు భయమెందుకని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. విద్యుత్ కొనుగోళ్లలో వేల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు.అసెంబ్లీలో బీఆర్ఎస్ పార్టీ నేతలపై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. మాజీ సీఎం కేసీఆర్ కాంట్రాక్టర్ల నుంచి డబ్బులు తీసుకుని రాష్ట్రానికి అన్యాయం చేశారని ఆరోపించారు. పవర్ ప్లాంట్ లు బీహెచ్ఈఎల్ కు ఇస్తున్నామని చెప్పి వాళ్ల నుంచి సివిల్ కాంట్రాక్టులు వీళ్ల బినామీలకు ఇప్పించి కమిషన్లు తీసుకున్నారని మండిపడ్డారు. సబ్ క్రిటికల్ నుంచి సూపర్ క్రిటికల్ కు అప్ గ్రేడ్ చేయాలని కేంద్రం సూచిస్తే కమీషన్లకు కక్కుర్తి పడి సబ్ క్రిటికల్ యంత్రాగాన్ని కొనుగోలు చేసి వాటికి టెండర్లు పిలిచి వాటితో పవర్ ప్లాంట్ కట్టించారన్నారు.దీంతో.. ఎప్పుడూ భద్రాద్రి పవర్ ప్లాంట్ లో ఏదో ఓ సాంకేతిక సమస్య తలెత్తుతూ వస్తుందని సీఎం రేవంత్? చెప్పారు. రెండున్నర ఏళ్లో పూర్తి చేయాల్సిన ప్రాజెక్టును తొమ్మిదున్నర ఏళ్ల గడుస్తున్నా పూర్తి చేయలేదని విమర్శించారు. గుజరాత్ కు చెందిన కంపెనీ నుంచి రూ. 1000 కోట్లు కమిషన్లు తీసుకుని పవర్ ప్రాజెక్టులు కట్టారని చెప్పారు. యాదాద్రి పవర్ ప్లాంట్ కూడా ఇలాగే చేశారని సీఎం మండిపడ్డారు. నిజాలు చెబితే బుకాయించే పనులు చేస్తున్నారని సోనియా దయతో జైపాల్ రెడ్డి కృషితో ఇప్పుడు తెలంగాణ వెలుగులు చిమ్ముతుందని తెలిపారు.ద

# నేడు రైతు రుణమాఫీ రెండో విడత నిధుల విడుదల


(మొదటి పేజీ తరువాయి)
కాగా.. మొదటి విడతలో లక్ష రూపాయల వరకు మాఫీ చేశారు. సాంకేతిక సమస్యల కారణంగా కొంత మంది రైతుల ఖాతాల్లో నగదు పూర్తిగా జమ కావడం లేదని ఫిర్యాదులు అందుతుండటంతో దీనిపై మంత్రి తుమ్మల స్పందించారు. మొదటి విడతలో లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేశారు. సాంకేతిక సమస్యల కారణంగా కొంత మంది రైతుల ఖాతాల్లో నగదు పూర్తిగా జమ కావడం లేదని ఫిర్యాదులు అందుతున్నాయని దీనిపై మంత్రి తుమ్మల వివరణ ఇచ్చారు. మొదటి విడతలో లక్ష రూపాయల వరకు రుణాలు ఉన్న రైతులకు మాఫీ అవుతుందని భావించగా కొంత మంది రైతుల ఖాతాల్లో సాంకేతిక సమస్యల వల్ల అది సాధ్యం కాలేదు. రుణమాఫీ సొమ్మును రిజర్వ్ బ్యాంకు ఈ-కుబేర్ విధానంలో జమ చేస్తున్నట్లు తెలిపారు. మొదటి విడతలో 17 వేల 877 మంది లబ్ధిదారుల ఖాతాల్లో 84.94 కోట్ల రూపాయలు జమ కాలేదన్నారు. ఆ నిధులు ఆర్‌బీఐ వద్దే ఉన్నాయని తెలిపారు.

# చంద్రబాబు, రాజశేఖరరెడ్డిలకు ఊడిగం చేసింది మీరు!: రేవంత్ రెడ్డి



హైదరాబాద్, ప్రజావినికిడి,జులై 29:
మంత్రి పదవులు ఇస్తే చంద్రబాబు, వైఎస్ రాజశేఖరరెడ్డిలకు ఊడిగం చేసింది మీరే కదా? అని బీఆర్ఎస్ నాయకులను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కానీ తాను మాత్రం టీడీపీలో ఉండి కూడా తెలంగాణకు జరిగిన అన్యాయంపై మాట్లాడానని చెప్పారు. గత ప్రభుత్వం తనను జైలుకు పంపినా భయపడలేదని... నిలబడి కొట్లాడానన్నారు. వాళ్లు అబద్దాలు మానకపోతే తాను నిజాలు చెప్పడం ఆపేది లేదన్నారు. అసెంబ్లీలో విద్యుత్ అంశంపై వాడివేడిగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... విద్యుత్ అంశంలో కమిషన్‌ను రద్దుచేయాలని బీఆర్ఎస్ సుప్రీంకోర్టుకు వెళ్లిందని, కానీ విచారణను ఎదుర్కోవాల్సిందేనని న్యాయస్థానం చెప్పిందన్నారు. కమిషన్‌ను రద్దు చేయడం కుదరదని తేల్చి చెప్పిందన్నారు.చైర్మన్ ప్రెస్ మీట్ నిర్వహించారనే అభ్యంతరంపై కోర్టు తమను అడిగిందన్నారు. చైర్మన్‌ను మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సుముఖంగా ఉందా? అని సుప్రీంకోర్టు తమను అడిగిందన్నారు. చైర్మన్‌ను మార్చేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని చెప్పామన్నారు. కమిషన్‌ను రద్దు చేయాలన్న వారి విజ్ఞప్తిని కోర్టు తిరస్కరించిందన్నారు.భద్రాద్రి పవర్ ప్లాంట్‌ను రెండేళ్లలో పూర్తి చేస్తామని ఒప్పందం చేసుకున్నప్పటికీ ఏడేళ్లు పడుతోందని విమర్శించారు. యాదాద్రి పవర్ ప్రాజెక్టును 2021లో పూర్తి చేస్తామని ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. కానీ అది ఇప్పటికీ పూర్తి కాలేదని విమర్శించారు. ఈ ప్రాజెక్టు పూర్తి కావడానికి మరో రెండేళ్లు పడుతుందన్నారు. యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్రాజెక్టుల్లో అవినీతిని తేల్చడానికే తాము కమిషన్‌ను వేశామన్నారు.

# కళ్లు తెరిచిన అధికారులు..




ఢిల్లీ
రాజిందర్‌నగర్‌లోని రౌస్ ఐఏఎస్ స్టడీ సర్కిల్‌లోకి వరద నీరు పోటెత్తి ముగ్గురు విద్యార్థులను బలితీసుకున్న తర్వాత అధికారులు కళ్లు తెరిచారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న 13 కోచింగ్ సెంటర్లను సీజ్ చేశారు. నిన్న పలు కోచింగ్ సెంటర్లపై దాడులు నిర్వహించిన అధికారులు నిబంధనలు ఉల్లంఘించి, నిర్వహిస్తున్న కోచింగ్ సెంటర్ల భరతం పట్టారు.
స్టోర్ రూమ్‌గా, పార్కింగ్ ఏరియాగా వాడుకోవాల్సిన సెల్లార్‌ను కమర్షియల్‌గా ఉపయోగించుకుంటున్నట్టు అధికారులు గుర్తించినట్టు ఢిల్లీ మేయర్ షెల్లీ ఒబెరాయ్ తెలిపారు. రాజిందర్‌నగర్‌లోని అన్ని కోచింగ్ సెంటర్లను సీజ్ చేసినట్టు వివరించారు. అవసరం అనుకుంటే ఢిల్లీ వ్యాప్తంగా తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. రౌస్ ఐఏఎస్ కోచింగ్ సెంటర్‌లోకి అకస్మాత్తుగా వరద నీరు పోటెత్తిన ఘటనలో మంచిర్యాల అమ్మాయి తానియా సోని (25)తోపాటు ఉత్తరప్రదేశ్‌కు చెందిన శ్రేయ యాదవ్ (25), కేరళలోని ఎర్నాకుళానికి చెందిన నవీన్ దల్విన్ (29) ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది.

# పవర్ ఫైట్




హైదరాబాద్, ప్రజావినికిడి,జులై 29: విద్యుత్ రంగ చర్చలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి మధ్య మాటల యుద్ధం తారస్థాయిలో జరిగింది.. అసలు కంటే వ్యక్తిగత విషయాలపైనే ఇద్దరు ఫోకస్ చేసుకున్నారు.. అసెంబ్లీలో విద్యుత్ పైచర్చ సందర్భంగా ఈ మధ్య మాటల తూటాలు పేలాయి. సవాళ్లు ,ప్రతిసవాళ్లు విసురుకున్నారు.జగదీష్ రెడ్డిపై కోమటరెడ్డి విరుచుకుపడ్డారు. జగదీష్ రెడ్డికి నల్గొండలో క్రిమినల్ రికార్డ్ ఉందని ఆరోపించారు. జగదీష్ రెడ్డిపై ఆరోపణలు నిరూపించకపోతే తన ఎమ్మెల్యే, మంత్రి పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు కోమటిరెడ్డి. తనపై ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానన్నారు జగదీష్ రెడ్డి. కోమటి రెడ్డి సవాల్ ను స్వీకరిస్తున్నానని చెప్పారు జగదీష్ రెడ్డి.
జగదీశ్ రెడ్డి జీవితమంతా కిరాయి హత్యలు, దొంగతనాలు అంటూ మండిపడ్డారు మంత్రి. జగదీష్ రెడ్డి 16 ఏళ్లు కోర్టుల చుట్టూ తిరిగారన్నారు. జగదీశ్ రెడ్డిపై చేసిన ఆరోపణలు నిరూపిస్తానని సవాల్ చేశారు. ఆరోపణలు నిరూపించకుంటే ఎమ్మెల్యే, మంత్రి పదవికి రాజీనామా చేస్తానని నిండు సభలో మంత్రి ప్రకటించారు. సూర్యపేట రైస్ మిల్లులో జగదీష్ రెడ్డి దొంగతనం చేశారంటూ ఆరోపణలు గుప్పించారు.. రాంరెడ్డి హత్యకేసులో ఏ6 , ఓ హత్యకేసులో ఏ2 నిందితుడు జగదీశ్ రెడ్డి అంటూ చిట్టా విప్పారు.
నల్గొండలో జగదీష్ రెడ్డికి క్రిమినల్ రికార్డ్ ఉండటంతో మా జిల్లా నుంచి ఏడాది బహిష్కరించారన్నారు మంత్రి.
నిరూపించు.. రాజీనామా చేస్తా%ా% జగదీష్ రెడ్డి
కాగా జగదీశ్ రెడ్డి సీఎం, మంత్రి వ్యాఖ్యలను ఖండించారు. తాను హత్య కేసుల్లో నిందితుడినని నిరూపిస్తే ఇదే సభలో ముక్కు నేలకు రాసి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, రాజకీయాల నుంచి తప్పుకుంటానని జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు.రేవంత్ రెడ్డి ఎందుకు జైలు జీవితం గుర్తు చేసుకుంటున్నారో.. మళ్లీ అక్కడికే వెళ్లాలని అనుకుంటున్నారని కౌంటర్ ఇచ్చారు. తనకు కూడా చంచల్‌గూడ జైలు జీవితం గుర్తుందని అంటూ . తెలంగాణ ఉద్యమం కోసం జైలుకు పోయానన్నారు. ఆయనకు చర్లపల్లినే గుర్తు ఉంటది మళ్లీ యాది చేసుకంటున్నారని అన్నారు. సీఎం రేవంత్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తనపై ఆరోపణల చేసిన ప్రతి అక్షరం రికార్డుల నుంచి తొలగించాలి అని జగదీశ్ రెడ్డి డిమాండ్ చేశారు.
తాను చాలెంజ్ వేస్తున్నా.. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడిన దాంట్లో ఒక్కటి నిరూపించినా.. అందులో ఒక్కటి రికార్డు చూయించినా నేను ఈ సభలో ముక్కు నేలకు రాసి రాజీనామా చేసి పోతా.. రాజకీయాల్లో నుంచి వెళ్లిపోతా..! తప్పని నిరూపించకపోతే కోమటిరెడ్డి, రేవంత్ రెడ్డి ముక్కు నేలకు రాయాలి.. పదవులకు రాజీనామా చేయాలి. తాను తన చాలెంజ్‌కు సిద్ధంగా ఉన్నానని జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు.తాను ఎక్కడా తప్పు మాట్లాడలేదన్నారు జగదీష్ రెడ్డి. ఉపేక్షించం అని శాసనసభ వ్యవహారాల మంత్రి భయపెట్టిస్తున్నారు. ఒకటి కాదు మూడు హత్య కేసులు పెట్టారు తనపై అని పేర్కొన్నారు. ఈ మూడింటిలో కోర్టు నిర్దోషిగా తేల్చిందని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమం కేసులు తప్ప.. వేరే కేసులు లేనే లేవని తేల్చి చెప్పారు. ఒక్క కేసు నా మీద ఉన్న పెట్రోల్ బంక్ దొంగతనం కేసు అని అన్నారు. మిర్యాలగూడ కేసు మీద హౌస్ కమిటీ వేయండి.. ఒక్కటి నిర్ధారణ కాకపోయినా.. ముక్కు నేలకు రాసి రాజీనామా చేస్తాను. సీఎం, మంత్రి కూడా ముక్కునేలకు రాసి రాజీనామా చేయాలి అని జగదీవ్ రెడ్డి డిమాండ్ చేశారు.రంగాన్ని అప్పుల్లోకి నెట్టేసిందని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విమర్శించారు. శాసనసభలో పద్దులపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,. అప్పుల నుంచి విద్యుత్ రంగాన్ని బయటకు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. సీఎంపై మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి విమర్శలు సరికాదన్నారు. సభకు రాని కెసిఆర్ కు విపక్ష హోదా వేస్ట్ అంటూ వ్యాఖ్యానించారు.
"గత ప్రభుత్వ తప్పులు ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మాపై ఉంది. బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని నిర్వీర్యం చేసింది. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణకు అదనపు విద్యుత్‌ను యూపీఏ ప్రభుత్వం కేటాయించింది. జనాభా ప్రాతిపదికన కాకుండా రాష్ట్ర అవసరాల మేరకు విద్యుత్ కేటాయించారు. కేసీఆర్ సభకు వచ్చి మాట్లాడాలని కోరుతున్నాం. కేసీఆర్ సభకు ఎందుకు రావట్లేదని అడిగితే.. కేసీఆర్‌తో మాట్లాడే స్థాయి మాది కాదన్నారు. సభకు రానప్పుడు ఆయనకు ప్రతిపక్ష హోదా ఎందుకు? ప్రతిపక్ష నేత హోదా కేసీఆర్ కాకుండా వేరేవారు తీసుకోవచ్చు కదా? విద్యుత్ అవకతవకలపై కమిషన్ వేసి దర్యాప్తు చేస్తున్నాం. యాదాద్రి పవర్ ప్లాంట్ లాభదాయకం కాదని 2018లోనే చెప్పాను. ఈ ప్లాంట్ పూర్తయ్యేందుకు అదనంగా రూ.11 వేల కోట్లు ఖర్చు పెట్టాలి. డబ్బులు పోయినా యాదాద్రి పవర్ ప్లాంట్ పూర్తికాలేదు. రామగుండంలో పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని విభజన చట్టంలో ఉంది. అక్కడ కాకుండా యాదాద్రిలో ఎందుకు నిర్మించారు?" అని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విమర్శించారు.

# పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయుల పదోన్నతులు

హైదరాబాద్, ప్రజావినికిడి,జులై 29:
రాష్ట్రంలో ఇటీవల పదోన్నతి పొందిన దాదాపు 30 వేల మంది ఉపాధ్యాయులతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఆగస్టు 2వ తేదీన సమావేశం కానున్నారు.మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించే ఈ సమావేశ ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సోమవారం సంబంధిత ఉన్నతాధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో డిజిపి జితేందర్, ఎస్సీ డెవలప్మెంట్ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం, రోడ్లు భవనాల శాఖ కార్యదర్శి హరిచందన, హైదరాబాద్ నగర పోలీస్



కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంతరావు తదితర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ%ా%గతంలో ఎన్నడూ లేనంత పెద్ద సంఖ్యలో రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించడం జరిగిందని, ఈ పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులందరితో ముఖ్యమంత్రి నేరుగా మాట్లాడేందుకు ఆగస్టు రెండవ తేదీన ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఎల్బీ స్టేడియంలో దాదాపు 30 వేల మందికి రెయిన్ ప్రూఫ్ టెంటు సౌకర్యం కల్పించాలని, వివిధ జిల్లాల నుంచి వొచ్చే ఉపాధ్యాయులకు తగు పార్కింగ్ ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమావేశ ప్రాంగణంలో కావలసిన మంచినీరు, పారిశుధ్యం తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.

# మద్దతు ధరపై కాంగ్రెస్ మొసలి కన్నీరు..

- కౌలు రైతులకు రూ.15వేల సాయం ఏమైంది
- వరికి రూ.500 బోనస్ ఎందుకు ఇవ్వడం లేదు
- కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి
- లోక్‌సభలో బీజేపీ విప్‌గా కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

న్యూఢిల్లీ ప్రజావినికిడి,జులై 29:
పార్లమెంటు వెదికగా ప్రతిపక్ష నెత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ రైతు రాజకీయాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. 2004 నుంచి 2014 వరకు రైతు సమస్యలను కాంగ్రెస్ గాలికొదిలేసిందని విమర్శించారు. నిపుణుల కమిటీల రిపోర్టులను తుంగలో తొక్కిన కాంగ్రెస్.. ఇవాళ మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం రైతులకు సమయానుగుణంగా కనీస మద్దతు ధర(ఎంఎస్పీ) ఇస్తున్నా బురదజల్లే ప్రయత్నం చేయడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ మొసలి కన్నీళ్లను ప్రజలు, రైతులు నమ్మే పరిస్థితి లేదని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2004లో యూపీఏ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత.. రూపొందించుకున్న కనీస ఉమ్మడి ప్రణాళిక(సీఎంపీ)లో పేర్కొన్నట్లుగా ఎం.ఎస్ స్వామినాథన్ నేతృత్వంలో 'నేషనల్ కమిషన్ ఆన్ ఫార్మర్స్ (ఎన్సీఎఫ్)' ను 2004లో ఏర్పాటు చేశారని గుర్తుచేశారు.
స్వామినాథన్ కమిటీ.. రైతు పెట్టుబడికి 50 శాతం అదనంగా కనీస మద్దతు ధర ఉండాలని చెప్పిన విషయాన్ని యూపీఏ సర్కారు పట్టించుకోలేదన్నారు. మోదీ అధికారంలోకి రాగానే ఆ సూచనను అమలు చేస్తున్నారని తెలిపారు. సమయానుగుణంగా పంటల ఎమ్మెస్పీలను పెంచుతున్నారని వెల్లడించారు. రాహుల్ గాంధీ పార్లమెంటులో చేసిన వ్యాఖ్యలు, సూచనలను కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్‌లో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. తెలంగాణలో వాగ్దానం చేసినట్లుగా అన్నదాతలకు, కౌలు రైతులకు రూ.15వేల ఆర్థిక సహాయం(రైతు భరోసా), రైతు




కూలీలకు రూ.12 వేలు, వరికి రూ.500 బోనస్ ఇస్తామన్న హామీపై రాహుల్ ఎందుకు మాట్లాడరని కిషన్‌రెడ్డి నిలదీశారు.

## బీజేపీ హయాంలోనే ఎస్సీ, ఎస్టీలకు గుర్తింపు: ఈటల



బీజేపీ హయాంలోనే దేశంలోని గిరిజనులు, దళితులు, మైనారిటీలకు గుర్తింపు లభించిందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. సోమవారం లోక్ సభలో తొలిసారిగా ఈటల రాజేందర్ మాట్లాడారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాటలు విని ఆశ్చర్యం కలిగిందన్నారు. కాంగ్రెస్ పాలనలో దేశంలోని ఏ వర్గానికీ మంచి జరగలేదన్నారు. తెలంగాణలో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఏ ఒక్క దళితుడు, గిరిజనుడు, ఓబీసీ ముఖ్యమంత్రి కాలేదన్నారు. బీజేపీ హయాంలోనే మైనారిటీ వర్గానికి చెందిన అబ్దుల్ కలాం, దళిత సామాజిక వర్గానికి చెందిన కోవింద్, ఆదివాసీ మహిళ ద్రౌపది ముర్ములకు అవకాశం దక్కిందన్నారు.

## లోక్‌సభలో విప్‌గా కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి లోక్‌సభలో బీజేపీ విప్‌గా అవకాశం దక్కింది. లోక్‌సభలో ఒక చీఫ్ విప్‌తో పాటు 16 మంది విప్‌లను నియమించినట్టు బీజేపీ పార్లమెంటరీ పార్టీ కార్యాలయ కార్యదర్శి శివ్ శక్తినాథ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చీఫ్ విప్‌గా డాక్టర్ సంజయ్ జైశ్వాల్ నియమితులయ్యారు.

## అమ్మవారు రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉంచాలి



ప్రజావినికిడి,(అంబర్ పేట్):
ఆషాడ మాసం బోనాల జాతర సందర్భంగా అంబర్పేట్ డివిజన్ ప్రేమ్ నగర్ లో గల శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో బీసీ విద్యార్థి విభాగం నాయకుడు రాజశేఖర్ గంగపుత్ర విచ్చేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ గంగపుత్ర మాట్లాడుతూ, అమ్మవారు తెలంగాణ రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉంచాలని కోరారు. పాడి పంటలు బాగా పండించి రైతులకు అండగా ఉండాలన్నారు.విద్య, ఆరోగ్యం అలాగే పది సంవత్సరాల నుంచి లేకుండా ఉన్న పేద ప్రజలకు కొత్త రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వాలని ఆశించారు. కార్యక్రమంలో మైలారం రాజు,ప్రభాకర్ గౌడ్, భాస్కర్ గౌడ్,బీరప్ప, సతీష్,మహేష్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ 128 డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ లోని నేతాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న బిజెపి నాయకులు 125 డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి,అసెంబ్లీ కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్,128 డివిజన్ అధ్యక్షులు పత్తి సతీష్ , 125 డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సాయి,వినయ్,వేణు వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను సన్మానించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):జులై 29,
తెలంగాణ రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మర్యాదపూర్వకంగా వారి నివాసంలో కలిసి శాలువతో సన్మానించారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు..

**కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కొలన్ హన్మంత్ రెడ్డి..**



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి కార్యాలయంలో 19వ డివిజన్ బి ఆర్ ఎస్ యూత్ ప్రెసిడెంట్ నందిగామ మహేష్ ముదిరాజ్ తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షతులై రాము,కళ్యాణ్,రాకేష్, మహేష్ అలాగే వారి బృందం సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.

## జయ శంకర్ జయంతి వారోత్సవాలను ప్రతీ కళాశాలలో నిర్వహించాలి



ప్రజావినికిడి,(అంబర్ పేట్): తెలంగాణ లెక్చరర్స్ ఫోరం (టి.ఎల్.ఎఫ్) అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాద్ టి.ఎల్.ఎఫ్ రాష్ట్ర కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర ముఖ్య సభ్యుల సమావేశం నిర్వహించారు.రాష్ట్ర చైర్మన్ డా.కత్తి వెంకటస్వామి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య జయశంకర్ జయంతి వారోత్సవాలను ప్రతీ కళాశాలలో నిర్వహించాలన్నారు. తెలంగాణ విద్యా విధానంలో సమూల మార్పు కోసం కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డిని అభినందించారు. తెలంగాణ లెక్చరర్స్ ఫోరం ప్రతి జిల్లా కేంద్రంలో ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత విద్యా వరకు నిష్ణాతులైన విద్యావంతులను ఒకే వేదిక పైకి తీసుకునివచ్చి విద్యా సదస్సులను నిర్వహించాలని తెలిపారు.మోడల్ స్కూల్స్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతులతో పాటు నిబంధనలకు అనుకూలంగా స్థానచలనం వెంటనే పూర్తి చేయాలని ఉద్బోధించారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ప్రైవేట్ విద్యా సంస్థలలో పని చేస్తున్న బోధన,బోధనేతర సిబ్బందికి 12 నెలల గౌరవ వేతనం, ఉద్యోగ భద్రతతో పాటు హెల్త్ కార్డులు కల్పించాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణయ్య,ప్రధాన కార్యదర్శి వేణు, కార్యనిర్వాహక అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోపీనాథ్,అక్రం,ఫరీద్, తిరుపతి,రవి, జనార్ధన్, ఆంజనేయులు, షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి..

**మున్సిపల్ నాయకులు హరినాథరావు..రాములు..**



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
ఏఐటియూసీ మున్సిపల్ యూనియన్ నాయకత్వాన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మున్సిపల్ నాయకులు వి.హరినాధరావు చర్లపల్లి రాములు సోమవారం గాజులరామార%శీ% లో మున్సిపల్ కార్మికులను కలిసి ఇంద్ర పార్క్ లో ధర్నాకు కార్మికులందరూ భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. అసెంబ్లీ జరుగుతున్న సందర్భంగా జిహెచ్ఎంసి లో పనిచేసే అన్ని రంగాల కార్మికులు రేపు అనగా 30 న మంగళవారం రోజున ఉదయం 10 గంటలకు ఇందిరాపార్క్ దగ్గర ధర్నా చేయడం జరుగుతున్నది. కార్మికులందరూ సమయానికి ఇందిరాపార్కు కు చేరుకోవాలని, కార్మికులకు పిలుపునిచ్చారు. మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్స్ ను పరిష్కరించుకునే విధంగా ప్రతి ఒక్క కార్మికుడు ఇంద్ర పార్కు కూ తరలి రావాలని కోరుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసీ నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

## మార్కండేయ నగర్ లో పలారం బండి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు..



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం 129 డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్ లో నిర్వహించిన పలారం బండి ఊరేగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న బిజెపి నాయకులు 125 డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి,అసెంబ్లీ కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్,128 డివిజన్ అధ్యక్షులు పత్తి సతీష్ , 125 డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు దీపక్, రమేష్,నవీన్ యాదవ్, వెంకీ నేత సాయి, వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## లోక్ సభలో బిజెపి విప్ గా చేవెళ్ల ఎం.పి.కొండా విశ్వేశ్వర్ రెడ్డి...

ప్రజావినికిడి,(హైదరాబాద్):
చేవెళ్ల ఎం.పి.కొండా విశ్వేశ్వర్ రెడ్డికి లోక్ సభలో అరుదైన గౌరవం దక్కింది. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీకి లోక్ సభ లో విప్ గా బాధ్యత నిర్వహించే అవకాశం వచ్చింది. ఈ మేరకు భారతీయ జనతా పార్టీ కేంద్ర కార్యాలయం నుండి లోక్ సభ స్పీకర్ కు పార్టీ తరుపున చీఫ్ విప్ మరియు విప్ లుగా నియమించిన వారి పేర్లను తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం నుండి లోక్ సభ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డికి కూడా ఆ అవకాశం రావడం హర్షణీయం..



## ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పలహారం బండి ఊరేగింపు



ప్రజావినికిడి,(అంబర్ పేట్):
ఆషాడ మాసం బోనాల సందర్భంగా అంబర్పేట్ మహంకాళి దేవాలయం అమ్మవారికి ప్రవీణ్ ముదిరాజ్ కే.పీ.ఎం ఆధ్వర్యంలో పలహారం బండి,తొట్టెల ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కాలనీ నుండి ఊరేగింపు ప్రారంభమై మహంకాళి దేవాలయం వరకు పోతురాజుల విన్యాసాలతో కొనసాగింది.ముఖ్య అతిథులుగా బీసీ విద్యార్థి విభాగం నాయకులు రాజశేఖర్ గంగపుత్ర,బిజెపి అంబర్పేట్ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ మైలారం రాజు భాస్కర్ గౌడ్, తిరుపతి గుప్త హాజరయ్యారు.ఈ సందర్భంగా రాజశేఖర్ గంగపుత్ర మాట్లాడుతూ ప్రజలందరినీ చల్లగా చూడాలని అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరారు.ఈ కార్యక్రమంలో రంజిత్,ప్రణీత్, పవన్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## గగన్ పహాడ్ బాబుల్ రెడ్డినగర్ బోనాల ఉత్సవాలలో పాల్గొన్న

**రాజేంద్రనగర్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి..**





ప్రజావికిడి (రాజేంద్రనగర్):జూలై 29: గగన్ పహాడ్,బాబుల్ రెడ్డి నగర్ బోనాల ఉత్సవాలలో పురస్కరించుకుని రాజేంద్రనగర్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి గ అమ్మవారి ఘట్టాల ఊరేగింపు అలాగే ఫలహారం బండి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్బంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి కి కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది.అమ్మవారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.అమ్మవారి చల్లని ఆశీస్సులు మరియు దీవెనలతో ప్రజలందరూ జీవితాంతం సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టఐశ్వర్యాలతో జీవితాంతం ఆనందంగా ఉండాలని ఆకాంక్షించడం జరిగింది.రాష్ట్రంలో సుభిక్షంగా వర్షాలు కురిసి ప్రజలందరూ పాడిపంటలతో సుభిక్షంగా ఆనందంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో టి. చిన్న,శివ కుమార్, రమేష్ రెడ్డి,సెంట్రింగ్ శ్రీను,శేఖర్,శంకర్ సోమ శ్రీను,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## రాష్ట్ర ప్రజల సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలి

**మైలార్ దేవ్ పల్లి, నర్కుడ, చౌదర్ గూడ పోచమ్మ బోనాల ఉత్సవాలలో , పలహార బండ్ల ఊరేగింపు లో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..**





ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):జులై 29: రాష్ట్ర ప్రజల సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలర్దేవులపల్లి లో ఆషాడ బోనాలు పురస్కరించుకొని మైలార్దేవపల్లి డివిజన్ లోని బంగారు మైసమ్మని దేవాలయం టీఎన్జీవోస్ కాలనీ, కాటేదాన్ గణేష్ ననర్ లో తొట్టెల పలాహార బండ్ల ఊరేగింపు లో మరియు శంషాబాద్ మండల పరిధిలోని నర్కూడ గ్రామంలో పలారం బండి ఉత్సవాలలో,చౌదర్ గూడ గ్రామంలో పోచమ్మ బోనాల ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప నల్లపోచమ్మ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన తొట్టెల ఊరేగింపులో పాల్గొన్న డిప్యూటీ మేయర్, ఎన్ఎంసీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిక అయినటువంటి బోనాల పర్వదినాన్ని పురస్కరించుకుని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రాజీవ్ గృహకల్ప నల్లపోచమ్మ యూత్ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన తోట్టెలు ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్,ఎన్ఎంసీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్,సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, నాయకులు,యువ నాయకులు, యువకులు, కాలనీవాసులు, మహిళా మూర్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

# రిజిస్ట్రేషన్ చార్జీల పెంపుపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలి

**మార్కెట్ వ్యాల్యూ పెంచితే రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ తగ్గించాలి 3% చేయాలి**

**సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్**




**ప్రజావినికిడి, సూర్యాపేట్:**

రాష్ట్ర ప్రభుత్వం భూముల రిజిస్ట్రేషన్ చార్జీల పెంపుపై పునరాలోచించాలని ఒకవేళ మార్కెట్ వ్యాల్యూ పెంచితే రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ తగ్గించాలి 3% పర్సంటేజ్ చేయాలి సూర్యాపేట జిల్లా లిరియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు సావిత్రిబాయి పూలే జాతీయ లివిశిష్ట సేవా అవార్డు గ్రహీత పంతంగి వీరస్వామి గౌడ్ కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రిజిస్ట్రేషన్ చార్జీలను గత ప్రభుత్వం పెంచిందని గుర్తు చేశారు. తిరిగి నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచితే సామాన్య ప్రజలకు ఇబ్బందిగా మారే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్ చార్జీల పెంపుతో రియల్ ఎస్టేట్ రంగం కుదేలు కానుందని వివరించారు. మార్కెట్ విలువలు పెరగడం వల్ల సామాన్య ప్రజలకు బిల్డింగ్ పర్మిషన్ తో పాటు ఎల్ ఆర్ ఎస్ కు విపరీతంగా డబ్బులు ఖర్చు అయ్యే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. మార్కెట్ రేట్లు పెంచడంతో సామాన్య ప్రజలు కనీసం ఇంటిని నిర్మించుకునే పరిస్థితిలో ఉండలేరని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న చార్జీలని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఒకవేళ భూముల మార్కెట్ వ్యాల్యూ పెంచితే రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ తగ్గించాలి 3% పర్సెంట్ చేయాలి గతంలో ఎల్ అర్ ఎస్ కోసం ఆన్లైన్లో 10000 రూపాయలు చెల్లించిన వారికి మున్సిపాలిటీ అధికారులు ఆప్షన్ తీసుకోవట్లేదు అని చెబుతున్నారు. అవి కూడా ఎల్ఆర్ఎస్ పెండింగ్ లేకుండా రెగ్యులర్ చేసేటట్టు ప్రభుత్వం అమలు చేయాలి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎల్ఆర్ఎస్ కొరకు వెయ్యి రూపాయలు కట్టినవే అమలు చేస్తున్నారు పదవేల రూపాయలు కట్టినవి అమలు చేయట్లేదని అన్నారు. 142 సబ్ రిజిస్టర్ ఆఫీసులు ఉన్నవి ఒక పది మాత్రమే సుమారు సొంత భవనాలు ఉన్నవి మిగతా అన్ని అద్దె భవనాలు శిథిలావస్థలో ఉన్నాయి వాటన్నిటిని కూడా పరిశీలించి కొత్త భవనాలు స్థలాలు కేటాయించి నిధులు మంజూరు చేసి సబ్ రిజిస్టర్ కార్యాలయలు ఏర్పాటు చేసి సిబ్బంది కొరత లేకుండా ప్రభుత్వం చూడాలి సూర్యాపేటలో కృష్ణ కాలనీలో గత 20 సంవత్సరాల క్రితమే సబ్ రిజిస్టర్ కార్యాలయానికి ఎనిమిది గుంటల స్థలం భూమి యజమానులు సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసుకు రిజిస్ట్రేషన్ చేశారు. కావున దానికి నిధులు కేటాయించాలని సూర్యాపేట జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు. కొత్త భవనాలు ఏర్పాటు చేయాలి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ రియల్ ఎస్టేట్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి జిల్లా కోశాధికారి పాల సైదులు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్ పట్టణ గౌరవ సలహాదారుడు మండాది గోపాల్ రెడ్డి పట్టణ ఉపాధ్యక్షుడు అయితే గాని మల్లయ్య గౌడు ఆకుల మారయ్య గౌడ్ పట్టణ కార్యదర్శి గిరీశం పట్టణ ఉపాధ్యక్షుడు బానోతు జానీ నాయక్ పట్టణ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి వెంకన్న పట్టణ ఉపాధ్యక్షుడు ఖమ్మం పాటీ అంజయ్య గౌడ్ పట్టేటీ కిరణ్ జిల్లా ఉపాధ్యక్షుడు కోడి లింగయ్య కిషోర్ కుమార్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## చౌదర్ గూడ పోచమ్మ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న.. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్..

**మాజీ జడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్..**






**ప్రజావినికిడి,జులై 29, (శంషాబాద్):**

శంషాబాద్ మండలం చౌదర్ గూడ గ్రామం పోచమ్మ బోనాలకు విచ్చేసిన రాజేంద్రనగర్ శాసనసభ్యుడు టి ప్రకాష్ గౌడ్,మాజీ జడ్పీటీసీ నీరటి తన్విరాజు ముదిరాజ్ బోనాల ఉత్సవాల పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ చౌదర్ గూడ గ్రామ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అమ్మవారి చల్లని ఆశీస్సులు మరియు దీవెనలతో ప్రజలందరూ జీవితాంతం సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టఐశ్వర్యాలతో జీవితాంతం ఆనందంగా ఉండాలని ఆకాంక్షించడం జరిగింది. రాష్ట్రంలో సుభిక్షంగా వర్షాలు కురిసి ప్రజలందరూ పాడిపంటలతో సుభిక్షంగా ఆనందంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కొడగంటి చంద్రారెడ్డి, గడ్డం శేఖర్ యాదవ్, మాజీ సర్పంచ్ కటికల రాజ్ కుమార్,మాజీ వార్డు సభ్యులు తాళ్ల శ్రీనివాస్ గౌడ్,మల్చలం లింగం,మల్చలం జంగయ్య,ముత్యాల సురేష్, మునగాల మహేష్,పోగాకు మల్లేష్,తాళ్ల నరేష్ గౌడ్,బక్క అశోక్, పొగాకు సిద్ధూ, కమ్మదనం వినోద్, నానాజీపురం కృష్ణ నానాజీపురం శ్రీకాంత్, బక్క లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న

**షాద్ నగర్ బిజెపి ఉపాధ్యక్షులు మల్చలం రాము.. వారి కుటుంబ సభ్యులు..**



ప్రజావినికిడి,(షాద్ నగర్): శంషాబాద్ మండలంలోని చౌదరిగుడా గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా సోమవారం రోజు షాద్ నగర్ పట్టణం బిజెపి ఉపాధ్యక్షులు మల్చలం రాము కుటుంబ సమేతంగా అమ్మవారికి మొక్కు చెల్లించుకుని బోనం సమర్పించారు. తదనంతరం రాము మాట్లాడుతూ,రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అదేవిధంగా సకాలంలో వర్షాలు కురియాలని అన్నదాతలు ఎల్లప్పుడూ పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ జాతియ వినియోగదారుల హక్కుల కమిషన్**

## గ్రేటర్ హైదరాబాద్ చైర్మన్ గా గడ్డం దత్తాత్రేయ...




ప్రజావినికిడి,(హైదరాబాద్):

నాణ్యత లేని,కల్తీ వస్తువులను దర్జాగా విక్రయిస్తున్న వారిని నిలదీసే హక్కు ప్రతి వినియోగదారునికి ఉందని, వినియోగదారులకు వారి హక్కుల పై అవగాహన కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానని నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ గ్రేటర్ హైదరాబాద్ చైర్మన్ గడ్డం దత్తాత్రేయ అన్నారు. గడ్డం దత్తాత్రేయ ను ఎన్ సి ఆర్ సి గ్రేటర్ హైదరాబాద్ చైర్మన్ గా నియమిస్తూ ఎన్ సి ఆర్ సి ఫౌండర్,జాతియ చైర్మన్ డా:ఎంవిల్ నాగేశ్వర రావు, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ లు శనివారం హైదరాబాద్ లో నిర్వహించిన ఒక కార్యక్రమం లో నియామకపు ఉత్తర్వులు అందచేశారు. ఈ సందర్భంగా గడ్డం దత్తాత్రేయ మాట్లాడుతూ,కొంత మంది స్వార్ధపరులు సొంత లాభం కోసం చిన్నపిల్లలు తాగే పాల దగ్గరి నుండి ప్రాణాపాయ పరిస్థితులలో అందించే ఔషధాల వరకు అన్నిటిని కల్తీచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరో వైపు కార్పోరేట్ కంపెనీలు,బడా వ్యాపార సంస్థలు, హొటళ్లు, రెస్టారెంట్ లు నిర్లక్ష్యంతో కాలం చెల్లిన నాణ్యత లేని వస్తువులను విక్రయిస్తున్నాయని ప్రతిరోజుపత్రికల్లో చూస్తూఉన్నామన్నారు

## మతతత్వ రాజకీయాలను తిప్పికొడదాం

**సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు సోమయ్య..**






ప్రజావినికిడి,(షాద్ నగర్):

రాబోయే రోజుల్లో మతతత్వ రాజకీయానికి వ్యతిరేకంగా పోరాడావలసిన అవసరం ఎంతైనా ఉందని సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు సోమయ్య అన్నారు ఈరోజు షాద్ నగర్ నియోజకవర్గం ఈదులపల్లి గ్రామంలో కాకా గెస్ట్ హౌస్ లో సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా జిల్లా శిక్షణ తరగతులను ప్రారంభమయ్యాయి ముందుగా పార్టీ జెండాను పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి సామెల్ ఎగరవేశారు అనంతరం సోమయ్య మాట్లాడుతూ,దేశంలో మతశక్తశక్తులు రాజకీయ రంగంలో చొరబడుతూ సమాజాన్ని అభివృద్ధి చందనీయకుండా కులాల మధ్య మతాల మధ్య రాజకీయాలు చేసి అభివృద్ధికి ఆటంకం కలిగించే విధంగా మతత శక్తులు కోరుకుంటున్నాయని దానికి తిప్పి కొట్టేందుకు పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ కార్యదర్శివర్గ సభ్యులు ఎన్ రాజు, జగదీష్,పగడాల యాదయ్య,సామెల్ శోభన్,కవిత,నర్సిరెడ్డి, అంజయ్య, శ్రీను నాయక్ ఈశ్వర్, కుర్మయ్య. వెంకటరమణ మహమ్మద్ బాబు లక్ష్మి,శంకర్,రాజు, జగన్,ప్రణయ్ చరణ్ మరియు జిల్లా ముఖ్య పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తీగాపూర్,కుమ్మరిగూడెం ఇముల్ నర్వ లో బోనాల ఉత్సాహాలు..

**ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి..**

**పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు దేవేందర్ యాదవ్,కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,ఎమ్మె**





ప్రజావినికిడి,(నందిగామ):

బోనాల పండుగ అనగానే తెలంగాణ ప్రాంత ప్రజల మనసులు పులకరిస్తాయని,భిన్న సంస్కృతులతో భిన్న భాషలతో మతసామరస్యానికి ప్రత్యేకంగా బోనాలు నిలుస్తాయని ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ కుమార్ రెడ్డిఅన్నారు. కొత్తూరు మండలంలోని తీగాపూర్ కుమ్మరిగూడెం,ఇముల్ నర్వ గ్రామలలో బోనాలను గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నాగరికుంట నవీన్ కుమార్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు దేవేందర్ యాదవ్,కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,ఎమ్మె సత్యనారాయణ హాజరై అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తెలంగాణ జాతి అస్థిత్వానికి ప్రత్యేకంగా నిలిచి బోనాల సంప్రదాయం అతి ప్రాచీనమనమని వర్షాకాలంలో అంటువ్యాధులు దరిచేరకుండా ఉండాలని అమ్మవారిని ప్రార్థించుకుంటూ చల్లగా చూడమని బోనం సమర్పించుకుంటారని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మాధవి గోపాల్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మెండే కృష్ణయ్య యాదవ్,మాజీ ఎంపిటిసి జగన్మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మిట్టు నాయక్, అజయ్ నాయక్,గోపాల్ నాయక్,ఆంజనేయులు, శ్రీశైలం,వివిధ గ్రామస్తుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



వలిగొండ ప్రజావినికిడి,జులై 29:
వలిగొండ మండల పరిధిలోని ఎద్దులగూడెం గ్రామంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఏదుళ్ళగూడెం గ్రామపంచాయతీ వద్ద లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గూడూరు వెంకట్ రెడ్డి లబ్ధిదారులకు మొత్తం రెండు లక్షల 20వేల రూపాయల చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమంలో గూడూరు యాదిరెడ్డి, ఏనుగు మధు, బోడపట్ల జాన్ రెడ్డి, ఏనుగు బాల్ రెడ్డి, బుర్ర రవి, జూకంటి వెంకటేశం, ఏనుగు దయాకర్ రెడ్డి, కాసుల బాలయ్య, బుర్ర శివకుమార్ గునిగంటి హరి గౌడ్, గునిగంటి నరేష్ తదితరులు పాల్గొన్నారు. లబ్ధిదారులు ఏనుగు ప్రదీప్ రెడ్డి, రూ,,20000. గుమ్మడి అండాలు, రూ,,21000,గూడూరు పాండు రెడ్డి, రూ,,22500. సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రూ,,60000,గుమ్మడి యాదిరెడ్డి రూ,,21000,నోముల అనిల్ రెడ్డి, రూ,,15500చైతన్యపురి ,ఏడబోయిన నిరంజన్, రూ,,60000,, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# సర్కారు బడుల్లో తగ్గుతున్న విద్యార్థులు

- గతేడాది కంటే 2.44 లక్షల మంది తగ్గుదల

- ప్రయివేటు స్కూళ్లలో 3.87 లక్షలు మంది పెరుగుదల

హైదరాబాద్, ప్రజావినికిడి,జులై 29:



రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఏటా తగ్గుతున్నది. 2023-24 విద్యాసంవత్సరంలో రాష్ట్రంలో 40,975 పాఠశాలలున్నాయి. వాటిలో 60,42,060 మంది విద్యార్థులు చదివారు. ఇందులో 30,143 ప్రభుత్వ పాఠశాలల్లో 26,36,630 (43.64 శాతం) మంది విద్యార్థులు, 10,832 ప్రయివేటు స్కూళ్లలో 34,05,430 (56.36 శాతం) మంది విద్యార్థులు విద్యనభ్యసించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కంటే ప్రయివేటు స్కూళ్లలో 7,66,800 (12.72 శాతం) మంది పిల్లలు అధికంగా చదివారు. 2021-22 విద్యాసంవత్సరంలో ప్రభుత్వ బడుల్లో 30,78,189 మంది విద్యనభ్యసించారు. 2022-23 విద్యాసంవత్సరంలో 28,80,809 మంది చదివారు. అంటే 2021-22 కంటే 2022-23లో ప్రభుత్వ పాఠశాలల్లో 1,97,380 మంది విద్యార్థులు తగ్గడం గమనార్హం. 2022-23 కంటే 2023-24లో 2,44,179 మంది తగ్గిపోయారు. సర్కారు బడుల్లో ఏటా విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. అయితే కరోనా కారణంగా 2021-22 విద్యాసంవత్సరంలో ప్రయివేటు పాఠశాలల్లో కంటే ప్రభుత్వ బడుల్లోనే ఎక్కువ మంది విద్యార్థులు చదివారు. అప్పుడు ప్రభుత్వ స్కూళ్లలో 30,78,189 మంది చదివితే, ప్రయివేటు బడుల్లో 28,67,895 మంది చదివారు. అంటే ప్రయివేటు స్కూళ్లలో కంటే ప్రభుత్వ పాఠశాలల్లో 2,10,295 మంది విద్యార్థులు అధికంగా విద్యనభ్యసించారు. కరోనా ప్రభావం తగ్గిన తర్వాత ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఏటా పెరుగుతున్నది. 2021-22 విద్యాసంవత్సరంలో ప్రయివేటు బడుల్లో 28,67,895 మంది చదివితే, 2022-23 విద్యాసంవత్సరంలో 30,17,877 మంది చదివారు. అంటే 1,49,982 మంది విద్యార్థులు పెరిగారు. 2023-24 విద్యాసంవత్సరంలో 34,05,430 మంది చదివారు. 2022-23 విద్యాసంవత్సరంలో కంటే గత విద్యాసంవత్సరంలో ఏకంగా 3,87,553 మంది విద్యార్థులు పెరగడం గమనార్హం. రాష్ట్రంలో విద్యార్థుల నమోదు పెరుగుతున్నది. కానీ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఏటా తగ్గుతుండడం ఆందోళన కలిగించే అంశం. ప్రస్తుత విద్యాసంవత్సరం (2024-25)లో ఒకటో తరగతిలో 70 వేల మంది విద్యార్థులే ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు

## రంగారెడ్డి జిల్లాలోని హయత్ నగర్ లో సాయి శంకర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన

# రంగారెడ్డి జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం..






ప్రజావినికిడి,(హయత్ నగర్):

రంగారెడ్డి జిల్లా నిర్మాణ కౌన్సిల్ 28వ తేదీ కార్యక్రమం నిర్వహించాము ఈ సమావేశానికి రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు అధ్యక్షత వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షురాలు సృజన హాజరైనారు రంగారెడ్డి జిల్లా పోరాటాల జిల్లా ఈ జిల్లాలో సంఘాన్ని పెంపొందించాలని ఎన్ని చట్టాలు వచ్చినా మహిళలు ఇబ్బందులకు గురి అవుతున్నారని నాటి నుండి నేటి వరకు అనేక పోరాటాలు చేశారని ప్రతి పోరాటంలో మహిళలే ముందుంటున్నారని సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అణిచివేత గురవుతున్నారని 33 రిజర్వేషన్ అమలు కావాలని రాజకీయంగా ఆర్థికంగా మహిళలు ఎదగాలని 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న మహిళా సమైక్య ఎన్నో త్యాగాలు చేసిందని ఆ త్యాగాలనుస్ఫురించుకుంటూ రంగారెడ్డి జిల్లాను ఇంకా ముందుకు తీసుకెళ్లాలని చెప్పడం జరిగింది రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు ప్రధాన కార్యదర్శి ఫైమీదలు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో 10 మండలాలలో కమిటీలు ఉన్నదాన్ని 27 మండలాలకు విస్తరిస్తామని రాష్ట్రంలోనే రంగారెడ్డి జిల్లా నంబర్ వన్ స్థాయిలో ఉంచడానికి సహేశక్తుల కృషి చేస్తామని ఈరోజు మహిళలు హత్యలు అత్యాచారాలకు గురి అవుతున్నారని వాటిని అడ్డుకోవడంలో మన సంఘం అనేక చోట్ల అనేక సమస్యల పైన ముందుండి పోరాడిందని ఇకపైన బలోపేతానికి కృషి చేస్తామని చెప్పడం జరిగింది రంగారెడ్డి జిల్లా నిర్మాణ కౌన్సిల్లో 35 మంది కౌన్సిల్ పదిమంది ఆఫీస్ బేరర్స్ లతో కలిపి 17 మంది కార్యవర్గం రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలుగా కే అరుణ ప్రధాన కార్యదర్శిగా ఎండి ఫై మీద వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల ఉపాధ్యక్షులు లక్ష్మిరెడ్డి కమల శ్రీదేవి సహకార దర్శులు యాదమ్మ నవనీత లతో నూతన కమిటీ ఎన్నికయింది..

# ఊరికి నక్ష లేక భూములు మింగేస్తుండ్రు..!

### అధికారిక రెవెన్యూ నక్ష కోసం ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" కు విజ్ఞప్తి..

### కేశంపేట మండలం చింతకుంటపల్లి గ్రామస్తులు.. అస్తవ్యస్తంగా భూములు - అడ్డగోలుగా కాస్తులు..






ప్రజావినికిడి,(షాద్ నగర్):
స్వాతంత్రం వచ్చి ఏళ్ళు గడుస్తున్నా ఇంకా ఆ గ్రామంలో ఆ గ్రామానికి రెవిన్యూ నక్ష లేదు.. ఓసారి సర్వే చేసి చేతులెత్తేసిన దాఖలాలు లేకపోలేదు. నేటికీ గ్రామ రెవిన్యూ నక్ష లేకపోవడంతో ఎవరు ఎంత భూమిలో కాస్తులో ఉన్నారో కూడా చెప్పడం కూడా కష్టంగా మారింది. అడ్డగోలుగా భూముల పందేరం కూడా నడుస్తోంది.కేశంపేట మండలం చింతకుంటపల్లి గ్రామానికి చెందిన రైతులు దాదాపు 50 మంది ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ని సోమవారం క్యాంపు కార్యాలయంలో కలిసి తమ గ్రామానికి అధికారిక రెవెన్యూ నక్షను జారీ చేయుటకు విజ్ఞప్తి చేశారు.గ్రామ రెవెన్యూ మొత్తం దాదాపు 700 ఎకరాలు ఉన్నదనీ కానీ గ్రామానికి ఎటువంటి నక్ష లేక రెవెన్యూ గ్రామంలో రైతులు చాలా ఇబ్బందులకు గురువుతున్నామని తెలిపారు. గ్రామంలో ఉన్న భూమి కన్నా అదనంగా కబ్జాలో ఉన్నవారు కొందరైతే అసలు ఉన్న భూమి కూడా సరిగ్గా లేక ఇబ్బందులు పడుతున్న రైతులు మరికొందరు ఈ గ్రామంలో ఉన్నట్టు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రెవెన్యూ గ్రామాన్ని సర్వే చేయించి అధికారిక నక్ష జారీ చేయుటకు ఎమ్మెల్యేని కోరారు. రైతుల విజ్ఞప్తిని పరిశీలించిన ఎమ్మెల్యే వెంటనే రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి అట్టి సమస్యను పరిష్కరిస్తానని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేశంపేట్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ విరేష్, సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి, సురేష్ రెడ్డి,మాజీ ఎంపిటిసి సభ్యులు, శ్రీధర్ రెడ్డి, ఏ.పెంటయ్య, ఏ.అంజయ్య, అనెమోని పారేశ,అనెమోని మల్లేష్,శంకరయ్య, చాకలి యాదయ్య, బాబర్,సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ తీరు విమర్శలు, ప్రతివిమర్శలకే సరిపోతోంది

## : కాటిపల్లి వెంకటరమణారెడ్డి

హైదరాబాద్, ప్రజావినికిడి,జులై 29:



అసెంబ్లీ తీరు చూస్తుంటె విమర్శలు, ప్రతివిమర్శలకే సరిపోతోందని బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాసమస్యలపై చర్చను, పరిష్కారాన్ని పక్కన పెట్టి వ్యక్తిగత దూషణలకు దిగడం మంచిది కాదన్నారు. సోమవారం ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ... తాను రాజకీయాలకు కొత్త కాదని... సభకు మాత్రమే కొత్త అన్నారు. సీనియర్ సభ్యుల నుంచి తమలాంటి కొత్తవారు నేర్చుకునేలా సభ నడవాలని ఆకాంక్షించారు. భూమికి ఎవరూ ముగ్గు పోయలేదని, ఒకరు చేసిన పనిని మరొకరు ముందుకు తీసుకువెళుతున్నారని వ్యాఖ్యానించారు.రాష్ట్రంలో ప్రస్తుతం రైతుకు కావాల్సిన విద్యుత్ అందటం లేదని వాపోయారు. కొత్త జిల్లాలను ఏర్పాటు చేశారు తప్ప... ఎలక్ట్రిక్ డిపోలను ఏర్పాటు చేయలేదని గుర్తు చేశారు. ఇళ్ల మీద ఉన్న విద్యుత్ లైన్లను మార్చాలని సూచించారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను కాంగ్రెస్ ప్రభుత్వం సరిదిద్దాలని కోరారు. ప్రజా సమస్యలను పక్కన పెట్టి వ్యక్తిగత దూషణలు చేయడం సరికాదన్నారు.

# సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేయండి

## అసెంబ్లీలో మజ్లిస్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్

హైదరాబాద్, ప్రజావినికిడి,జులై 29:



రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలని, లేదంటే ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ పేరులో ప్రొహిబిషన్ పదాన్ని తొలగించాలని మజ్లిస్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ డిమాండ్ చేశారు.
మద్యపానాన్ని నిషేధించాలనే చిత్తశుద్ధి లేనప్పుడు శాఖ పేరులో 'ప్రొహిబిషన్' అనే పదం ఎందుకని ప్రశ్నించారు. అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌కు డ్రగ్స్, గంజాయి ఎక్కడ్నుంచి వస్తున్నాయో పోలీసులకు తెలుసని, నిజంగా వారికి నిర్మూలించాలనే ఉద్దేశం ఉంటే ఒక్క రోజు సరిపోతుందని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో లాఅండ్ఆర్డర్ అదుపు తప్పిందని, నేరాల రేటు పెరిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.పోలీసులు నేరాలు చేసే వారిని పట్టుకోకుండా... సామాన్యులను విచారించడం, కొట్టడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్‌కు మామూళ్లు వెళ్తున్నాయని, ఈ విషయమై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. పాతబస్తీతోపాటు ఇతర ప్రాంతాల్లో అర్ధరాత్రి వేళ పోలీసుల జులుంపై కోర్టులో పిల్ దాఖలు చేస్తామన్నారు. అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా నీలోఫర్ కేఫ్ తెరిచే ఉంటుందని, సిటీ కమిషనర్‌కు చాయ్, బిస్కట్లు వెళ్తున్నందునే దాన్ని మూసివేయడం లేదని ధ్వజమెత్తారు. మెట్రోతోపాటు ఎంఎంటీఎస్ సెకండ్ ఫేజ్‌నూ తీసుకొస్తే పాతబస్తీ పేదలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అక్రమ నిర్మాణాలను క్రమబద్ధీకరిస్తే జీహెచ్ఎంసీకి కనీసం రూ.10 వేల కోట్ల ఆదాయం వస్తుందని తెలిపారు.

# తెలుగు రాష్ట్రాల మార్కెట్లోకి యూనిటీ బ్యాంక్



హైదరాబాద్, ప్రజావినికిడి,జులై 29:
యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ (యూనిటీ బ్యాంక్).. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మార్కెట్లోకి అడుగుపెట్టింది. ఇందులో భాగంగా తొలుత హైదరాబాద్‌లో ఐదు శాఖలను ప్రారంభించింది. ఈ శాఖలను దిల్‌సుఖ్‌నగర్, ఎస్ఆర్ నగర్, మౌలాలి, సుచిత్ర క్రాస్‌రోడ్స్, కూకట్‌పల్లిలో ఏర్పాటు చేసినట్లు యూనిటీ బ్యాంక్ ఎండీ, సీఈఓ ఇంద్రజిత్ కమోత్రా వెల్లడించారు. రానున్న కొద్ది రోజుల్లో హైదరాబాద్‌లో మరో మూడు శాఖలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, విజయవాడల్లో శాఖలను ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలందించే ఉద్దేశంతో ఈ దీపావళి నాటికి క్రెడిట్ కార్డ్ విభాగంలోకి ప్రవేశించటంతో పాటు వ్యక్తిగత రుణాలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఇంద్రజిత్ తెలిపారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక





## సూపర్ స్టైలిష్ రాజాసాబ్‌గా ప్రభాస్ ఎంట్రీ

గ్లోబల్ స్టార్ హీరో ప్రభాస్ కాంపౌండ్ నుంచి చాలా కాలం తర్వాత వస్తోన్న కామెడీ ఎంటర్‌టైనర్ రాజాసాబ్ మారుతి డైరెక్షన్‌లో వస్తోన్న ఈ చిత్రం హార్రర్ కామెడీ జోనర్‌లో వస్తోంది. మలయాళ భామ మాళవికా మోహనన్ ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. కాగా ప్రభాస్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రాజాసాబ్ గ్లింప్స్ షేర్ చేసింది మారుతి టీం. ప్రభాస్ సూపర్ స్టైలిష్‌గా చేతిలో పూలబొకే పట్టుకొని అద్దంలో తనను తాను చూసుకుంటూ.. పూలు చల్లుతున్న విజువల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. గ్లోబల్ స్టార్ ప్రభాస్‌ను చాలా రోజుల తర్వాత సూపర్ కూల్ అండ్ స్టైలిష్ అవతార్‌లో చూసి సంబరాలు చేసుకుంటున్నారు అభిమానులు, మూవీ లవర్స్.మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన రాజాసాబ్ టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ మూవీలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ సంజయ్ దత్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. సంజయ్ దత్ ఈ చిత్రంలో ప్రభాస్ తాతగా కనిపించబోతున్నాడని ఇన్‌సైడ్ టాక్. మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. రిద్ధి కుమార్ కీలక పాత్రలో నటిస్తోంది. ఈ చిత్రాన్ని టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. రాజాసాబ్‌ను 2025 సంక్రాంతి సీజన్‌లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తుండగా%ౌ% దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

## అంత ఆసక్తికరంగా లేని మిస్టర్ బచ్చన్' టీజర్

దర్శకుడు హరీష్ శంకర్, రవితేజ కాంబినేషన్ లో వస్తున్న 'మిస్టర్ బచ్చన్' టీజర్ నిన్న విడుదలైంది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ ఈ సినిమాని నిర్మిస్తోంది. నిన్న జరిగిన ఈ టీజర్ ఫంక్షన్ కి రవితేజ వస్తాడు అనుకున్నారు, కానీ అతను రాలేదు. మామూలుగానే దర్శకుడు హరీష్ శంకర్ తన మాటలతో, సామాజిక మాధ్యమాల్లో వివాదాలతో ఉంటూ వస్తూ ఉంటాడు. అందుకేనేమో నిన్నటి టీజర్ కన్నా, అతను మీడియా వాళ్ళతో మాట్లాడిన మాటలే ఎక్కువ వైరల్ అయినట్టుగా కనపడుతోంది. అందుకే 'మిస్టర్ బచ్చన్' టీజర్ కూడా అంత గొప్పగా లేకపోవటంతో, టీజర్ ని ఎవరూ పట్టించుకోలేదు. హరీష్ శంకర్ వ్యాఖ్యలు, వివాదాల మాటలే ఎక్కువగా అందరినీ ఆకర్షించాయని అనుకుంటున్నారు. ఈ 'మిస్టర్ బచ్చన్' సినిమా ఇంతకు ముందు అజయ్ దేవగన్ నటించిన 'ది రైడ్' సినిమాకి అనువాదంగా చేస్తున్నారు. అయితే ఈ సినిమా ఎక్కువగా ప్యాకేజీలో హరీష్ శంకర్ తీశాడని పరిశ్రమలో వినిపిస్తున్న మాట. అందుకనే ఈ సినిమాపై అంతగా ఆశలు పెట్టుకొనవసరం లేదు అని కూడా అంటున్నారు. నిన్నటి టీజర్ ఫంక్షన్ కి రవితేజ రాకపోవటంతో రకరకాలుగా మాట్లాడుకుంటున్నారు. రవి తేజకి ఈ సినిమా ఫలితం ముందే తెలుసు, అందుకే రాలేదు అని, లేదు అతనికి ప్రొడక్షన్ హౌస్ కి మధ్య ఇంకా కొన్ని విషయాలు తేలలేదు అందుకని రాలేదు, అని అక్కడికి వచ్చిన వాళ్ళు మాట్లాడుకోవటం కనిపించింది. రవితేజ రాకపోవటంతో వచ్చిన అభిమానులు చాలా నిరాశ పడ్డారు. టీజర్ లో సినిమా గురించి ఇంకా కొంచెం రివీల్ చేస్తే బాగుండేది, హరీష్ శంకర్ టీజర్ లో విషయం చూపించలేకపోయారు అని కూడా అంటున్నారు.





## బోల్డ్ సీన్స్‌లో 'ఆషిక్ బనాయా'

బాలీవుడ్ నటి తనుశ్రీదత్తా గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. మోడల్ రంగంలో ఫెమినా మిస్ ఇండియా గా 2005 పేరు తెచ్చుకున్న ఈ భామ తర్వాత ఆషిక్ బనాయా ఆప్నే సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. ఈ చిత్రం అంతా హిట్ కాకపోయిన ఇందులో వచ్చిన ఆషిక్ బనాయా ఆప్నే పాట మాత్రం అప్పట్లో ఫుల్ వైరల్‌గా మారింది. ముఖ్యంగా పాటలో ఇమ్రాన్ హష్మీ, తనుశ్రీ దత్తా కెమెస్ట్రీ మాత్రం మాములుగా వర్క్ అవుట్ అవ్వలేదు. పాటలో ముద్దు సన్నివేశాలు చిత్రీకరించడం అప్పట్లో బాలీవుడ్‌లో చర్చకు దారి తీసింది. అయితే ఈ పాట ప్రశంసలతో పాటు విమర్శలు ఎదుర్కోన్న విషయం తెలిసిందే. అయితే ఈ పాటపై ఉన్న వివాదంపై తాజాగా తనూశ్రీ దత్తా స్పందించింది. ఆషిక్ బానాయా పాట గురించి మాట్లాడుతూ.. ఇమ్రాన్ హష్మీతో నేను దాదాపు మూడు చిత్రాల్లో నటించా. 'ఆషిక్ బనాయా ఆప్నే' మా కాంబోలో వచ్చిన తొలి చిత్రం. అందులో మా ఇద్దరిపై రొమాంటిక్ సీన్స్ చిత్రీకరించారు. ఈ సాంగ్ రిలీజ్ అయినప్పుడు చాలా విమర్శలు ఎదుర్కోన్నాను. రోమాంటిక్ సన్నివేశాలు, ముద్దు సీన్స్ బాలీవుడ్‌లో చాలా పెద్ద హీరోలే చేశారు. కానీ వాళ్లను ఇప్పటివరకు ఏమి అనలేదు. కానీ నేను ఆషిక్ బానాయాలో అలా కనిపించేసరికి అందరికి సమస్య వచ్చింది. నేను అది నా ఇష్టంతోనే చేశాను. అలాగే నాకు ఇమ్రాన్ హష్మీకి మధ్య ఎలాంటి పర్సనల్ రిలేషన్ షిప్ లేదు. మీడియా అలాంటివి క్రియేట్ చేసి కావాలని ప్రచురించింది. ఇమ్రాన్ హష్మీతో నాకు బ్రదర్ లాంటి రిలేషన్ ఉంది అని తెలిపింది. అయితే ఈ వ్యాఖ్యలపై ఇమ్రాన్ హష్మీ తాజాగా స్పందిస్తూ.. తాను ఎలా చెప్పిందో తనకు అర్థం కాలేదని దీనిపై ఎక్కువ స్పందించలేనని తెలిపాడు. ఇక తనుశ్రీ దత్తా తెలుగులో బాలయ్యతో కలిసి వీరభద్ర సినిమాలో నటించింది. ఈ సినిమా డిజాస్టర్ అవ్వడంతో తెలుగులో ఈ బ్యూటీకి అవకాశాలు రాలేవు.

## కన్నప్ప మూవీ నుంచి మధుబాల లుక్ రిలీజ్

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'లో దిగ్గజ నటులు భాగస్వామ్యం అవుతున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌లో డా.మోహన్ బాబు, మోహన్ లాల్, శరత్ కుమార్, ప్రభాస్, బ్రహ్మానందం, మధుబాల నటిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ ఈ సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి మధుబాల లుక్ రిలీజ్ చేశారు మేకర్స్. చెంచుల వీరత్వాన్ని తెలిపేలా ఉన్న ఈ లుక్ ఆకట్టుకుంటోంది. ఈ మేరకు పోస్టర్ పై రాసిన పదాలు వీరనారి తెగువను తెలుపుతున్నాయి. తాజాగా వదిలిన ఈ పోస్టర్ సినిమాపై ఉన్న ఆసక్తిని రెట్టింపు చేసింది. అనేక మంది పాన్ ఇండియా స్టార్స్ ఉండటం వల్ల అందరి దృష్టి ఈ ప్రాజెక్ట్ మీద పడింది.
"కన్నప్ప" సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చే విజువల్ వండర్‌గా రాబోతోంది. ధైర్యవంతుడైన యోధుడు శివుని భక్తుడైన కన్నప్ప కథను అద్భుతంగా మలుచుతున్నారు. కన్నప్ప అచంచలమైన విశ్వాసం తరతరాలుగా అందరికీ స్ఫూర్తినిస్తూ ఉంది. ఎంతో అంకితభావంతో విష్ణు మంచు ఈ పాత్రను పోషిస్తున్నారు" అని మేకర్స్ చెబుతున్నారు. మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ముఖేష్ కుమార్ సింగ్ డైరెక్ట్ చేస్తున్నారు. ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్ షూటింగ్ చివరి దశకు చేరుకుంది.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613